క్లుప్తంగా

గ్రంథాలయం తనిఖీ



రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న చైర్మన్ అంతిరెడ్డి

మాక్లూర్: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల నిల్వ, సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఆయన వెంట గ్రామస్తులు, నాయకులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం భూమి పూజ చేశారు. వేద పండితుడు బ్రహ్మశ్రీ వేదాంతం గోపికృష్ణశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణ మధ్య యంత్ర ప్రతిష్ఠాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాజం మచ్చేందర్, బోండ్ల సంతోష్, ఈర్ల రవి, బోన సుమన్, జక్కం ప్రసాద్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బౌద్ధ భిక్షువులకు సంఘీభావం



నినాదాలు చేస్తున్న నాయకులు

వేల్పూర్: బీహార్ రాష్ట్రంలో బౌద్ధులకు చెందిన బౌద్ధగయ స్థలాన్ని వారికి చెందకుండా కొందరు చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ ఆదివారం వేల్పూర్‌లో అంబేడ్కర్ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1949 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ప్రభాకర్, బాబూరావు, పి నారాయణ, శివకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

మోర్తాడ్: మోర్తాడ్‌లో శ్రీవేంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా ఆదివారం స్వామివారిని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు ప్రవీణ్‌శర్మ, గ్రామ కమిటీ అధ్యక్షుడు జక్కం అశోక్, నాయకులు బోగ ఆనంద్, గోపిడి సత్యనారాయణ, గడ్డం రవి, దడివె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అంబంలో హరినామ సప్తాహం



కీర్తనలు చేస్తున్న భక్తులు

రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్)లో రెండు రోజులుగా అఖండ హరినామ సప్తాహం కొనసాగుతోంది. హనుమాన్ ఆలయం వద్ద గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సప్తాహం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం పరమేశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో కీర్తనలు కొనసాగాయి. వివిధ గ్రామాల కీర్తనకారులు, భక్తులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న ప్రతినిధులు

రెంజల్: మండలంలోని సాటాపూర్‌లో పునఃర్నిస్తున్న రామాలయానికి ఆలయ కమిటీ ప్రతినిధులు విరాళాలను సేకరిస్తున్నారు. కమిటీ చైర్మన్ నితిన్, గంగారాం, రాకేశ్, సాయిలు తదితరులు ఉన్నారు.

నేడు శివాలయంలో పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం పేర్కొన్నారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తామని తెలిపారు.

డ్రోన్‌తో పిచికారీ

- పెరుగుతున్న ఆదరణ
- ఎకరానికి 10 నిమిషాలే సమయం
- రైతులకు సమయం, డబ్బు ఆదా



వీరన్నగుట్ట శివారులో డ్రోన్‌తో పంటకు పిచికారీ చేయిస్తున్న రైతు

రెంజల్ : సాగులో మూస ధోరణికి స్వస్తి పలుకుతు రైతులు పెరుగుతున్న ఆధునిక సాంకేతికతను అంది పుచ్చుకుంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పని జరిగేలా చూసుకుంటున్నారు. డబ్బుతో పాటు సమయం కలిసి రావడంతో మక్కువ చూపుతున్నారు. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న యాంత్రీకరణ రైతుకు కలిసి వస్తోంది. తాజాగా పంటలకు రసాయన ఎరువులు, మందుల పిచికారీకి రైతులు డ్రోన్‌ను వినియోగిస్తున్నారు. రెంజల్, బోధన్, నవీపేట్, నిజామాబాద్‌ల నుంచి డ్రోన్ నిర్వాహకులను పిలిపించుకుని పంటలకు పిచికారీ చేయిస్తున్నారు.

ఎకరాకు రూ. 350

డ్రోన్‌తో ఒక ఎకరాకు మందు పిచికారీ చేసేందుకు పది నిమిషాలే సమయం పడుతోంది. అందుకు రూ. 350 ఖర్చును రైతులు చెల్లిస్తున్నారు. తక్కువ సమయంతో ఎక్కువ ఎకరాల్లో పని పూర్తి కావడంతో రైతులు వీటిపై మొగ్గు చూపుతున్నారు. ఎకరాకు 20 లీటర్ల మందు అవసరముంటుంది. చేతి పంపు ద్వారా పిచికారీ చేయిస్తే గంట సమయం పడుతుంది. మందుని పిచికారీ చేసేందుకు ఒకరు, నీరు స్ప్రే పంపులో పోసేందుకు వారికి సహాయకురాలిగా మరో కూలీ అవసరముంటుంది. ఇద్దరికి ఎకరాకు రూ. 450 చెల్లించాల్సి వస్తుంది. ఈ విధానంతో రైతుకు అదనపు ఖర్చు, శ్రమ మిగులుతుంది.

ఖర్చు తగ్గుతోంది



డ్రోన్ పిచికారీతో ఖర్చుతో పాటు సమయం కలిసి వస్తోంది. డ్రోన్ యంత్రం రెక్కలు గాలికి స్పీడ్‌గా తిరగడంతో వరి కింది భాగం వరకు మందు చేరుకుంటుంది. ఈ సీజన్‌లో రెండు డోసుల మందును డ్రోన్ ద్వారా పిచికారీ చేయించాను.

– జాదవ్ రాజు, రైతు, వీరన్నగుట్ట

రైతులకు ప్రయోజనం



డ్రోన్ల ద్వార పిచికారీతో రైతులకు ప్రయోజనం కలుగుతుంది. స్ప్రే పంపుల వల్ల రైతులు గంటల తరబడి పొలంలోని బురదలో ఉండటంతో కాళ్లకు ఇన్‌ఫెక్షన్‌లు వచ్చేవి. పిచికారీ సమయంలో గాలి ద్వారా రసాయనాలు పీల్చుకుని అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. – సాయిబాబాగౌడ్, బాగేపల్లి

వంతెన నిర్మాణం వేగవంతం

- తొలగనున్న వాహనాల రాకపోకల ఇబ్బందులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

మాక్లూర్ : మండలంలోని గొట్టిముక్కల వద్ద చేపడుతున్న హై లెవల్ వంతెన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. మండలంలో లోలెవల్ వంతెనలతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతున్న ధీకంపల్లి, గొట్టిముక్కల, చిన్నాపూర్, అమ్రాద్‌తండాతో పాటు మరికొన్ని ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించి హై లెవల్ వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. చిన్నాపూర్ వంతెనకు రూ. 2 కోట్లు, గొట్టిముక్కల వంతెనకు రూ. కోటి80 లక్షల నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించింది. అమ్రాద్‌తండా, చిన్నాపూర్, ధీకంపల్లిలో వంతెనలు పూర్తయ్యాయి. గొట్టిముక్కల సైతం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ వంతెన పూర్తయితే వర్షాకాలంలో వాహనదారులకు ఇబ్బందులు తప్పుతాయి. మండలంలో హై లెవల్ వంతెనల నిర్మాణ పనులు పూర్తి కావస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వంతెన పైనుంచే వరద పారేది

మాది వల్లభాపూర్. మాక్లూర్‌కు వెళ్లాలంటే గొట్టిముక్కల రహదారి నుంచే వెళ్తాం. ప్రతి వర్షాకాలంలో ఈ దారి గుండా ఉండే లో లెవల్ వంతెనపై నుంచి వరద పారేది. దీంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. గొట్టిముక్కల వద్ద పనులు జరుగుతున్నాయి. అది పూర్తయితే ఇబ్బందులు తొలగుతాయి.

– శిలారి సుధాకర్, వల్లభాపూర్, మాక్లూర్



గొట్టిముక్కల వద్ద కొనసాగుతున్న హై లెవల్ వంతెన పనులు

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి



నినాదాలు చేస్తున్న నాయకులు



బోధన్‌లో దీక్షలో కూర్చున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్/ రెంజల్/ బోధన్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శ్యామ్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ తహసీల్ కార్యాలయం ఎదుట ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత చేయకుండానే ఉద్యోగాల ఫలితాలను విడుదల చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన రిలే దీక్ష ఆదివారం ఏడో రోజుకు చేరింది. సీఎం వెంటనే గ్రూప్స్ నియామకాల ప్రక్రియను నిలిపి, వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మైలారం రాము, నూత్‌పల్లి సంతోష్, గణేశ్, సాట్లపల్లి సుధాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ రెంజల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. దీక్షలో మండల ప్రతినిధులు భూమయ్య, పోశెట్టి, మోహన్, నవీన్, బాబురావ్, భూమన్న, సాయిలు తదితరులు పాల్గొన్నారు. బోధన్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష రెండో రోజుకు చేరింది. దీక్షలో నాయకులు పోచిరాం, సాయిలు అబ్బయ్య, కనకయ్య, కిరణ్, రామకృష్ణ, సంజు సంతోష్, సింగారి భూమయ్య ఉన్నారు.



ఆర్మూర్‌లో దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



నందిపేటలో..



మోస్రాలో..

కేటీఆర్, జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

సాక్షి నెట్‌వర్క్: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్‌ఎస్ అధినేత, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం దహనం చేశారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో కేటీఆర్, జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు ఊరేగించి ప్రధాన చౌరస్తాలో దహనం చేశారు. స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిలు దళిత వ్యతిరేకులు అని పీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ విమర్శించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఏకవచనంతోనే వారు సంబోధించడం పరిశీలిస్తేనే కేసీఆర్, కేటీఆర్ జగదీశ్‌రెడ్డిలలో ఎంత అహం దాగి ఉందో వెల్లడవుతోందని అన్నారు.



మోర్తాడ్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు



ముప్కాల్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు



రుద్రూర్‌లో..



పోతంగల్‌లో..



వర్ని మండల కేంద్రంలో..

ఎడపల్లిలో ఘనంగా బోనాలు



బోనాల పండుగలో పాల్గొన్న భక్తులు

ఎడపల్లి: మండల కేంద్రంలో రేణుకాఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా భక్తులు ఆదివారం బోనాలను ఊరేగించి రేణుకాఎల్లమ్మ, పోచమ్మకు సమర్పించారు. గ్రామంలోని గౌడ కులస్తులు ఇంటికో బోనం తీశారు. పట్నాలు వేసి విన్యాసాలు చేపట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బోనాలను ఊరేగిస్తున్న భక్తులు

భారతీయ చరిత్రను సమాజానికి అందించాలి



పెర్కిట్: సామాజిక మాధ్యమాలు నిజమైన భారతీయ చరిత్రను సమాజానికి అందించడానికి పాటుపడాలని ప్రముఖ సామాజిక కార్యకర్త మదన్ గుప్తా అన్నారు. ఆర్మూర్ పట్టణంలో ఆదివారం సమాచార భారతి ఇందూర్ విభాగ్ ఆధ్వర్యంలో 'సోషల్ మీడియా సంఘమం' అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అవాస్తవ ప్రచారాలకు అడ్డుకట్ట వేస్తూ సమాజానికి వాస్తవాలను తెలియజేసే విధంగా సోషల్ మీడియా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సురేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆశ్రమ ప్రారంభ వేడుకలు



సాధువులకు పాదపూజ చేస్తున్న భక్తులు



సాధువులకు తులాభారం చేస్తున్న భక్తులు

నందిపేట్: నందిపేట మండలం షాపూర్‌లో శ్రీరామ తపోవన ఆశ్రమ ప్రారంభ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గీతా పారాయణం, విష్ణు సహస్రనామం, శ్రీరామరక్ష స్తోత్రములతో శివానంద భారతి స్వామి చే ప్రణవ పతకా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగి రాములు మహరాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారాయణంతో పాటు శివానంద భారతి స్వామికి భక్తులు పాదపూజ, తులాభారం నిర్వహించారు. అనంతరం ఆశ్రమానికి విచ్చేసిన సాధువులను సన్మానించారు. కార్యక్రమంలో బాలానంద సరస్వతి, శాంతానంద మాతాజీ, బ్రహ్మానంద మహరాజ్, దశరథ్ మహరాజ్, సదానంద మహరాజ్, సత్యనారాయణ మహరాజ్, బాద్గుణ గంగారెడ్డి, ఫతేపూర్ గంగారెడ్డి, షాపూర్ గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



భూమి పూజ చేస్తున్న నాయకులు

వర్ని: వర్ని మండలం సత్యనారాయణపురం గ్రామంలో రూ. 70 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను వర్ని మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సురేశ్‌బాబా ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, రాజిరెడ్డి, సాయిబాబా, కృష్ణ, కరీం, రంజానాయక్ పాల్గొన్నారు.

చిన్నాపూర్‌లో..



చిన్నాపూర్‌లో భూమి పూజ చేస్తున్న నాయకులు

మాక్లూర్: మండలంలోని చిన్నాపూర్‌లో రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పుప్పాల చిన్న, గంగోనె వినోద్, సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	యుగానికి ఒక్కడు (తెలుగు)-10.50, 7.05 ల్యాంప్(తెలుగు)-1.55 1000 వాలా(తెలుగు)-4.20 ఛావా(హిందీ)-10.10
స్క్రీన్-2	ఛావా(తెలుగు)-11.30, 2.50, 6.10, 9.30
స్క్రీన్-3-	దిల్‌రూబా (తెలుగు) - 10.15, 1.25, 7.30, 10.40 ఆఫీసర్ ఆన్ డ్యూటీ(తెలుగు)-4.35
స్క్రీన్-4	కోర్ట్(తెలుగు)-10.00, 1.05, 4.10, 7.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫెషియన్)

స్క్రీన్-1	దిల్‌రూబా(తెలుగు) - 11.00, 4.35, 7.30, 10.25 ఛావా(హిందీ)-1.40
స్క్రీన్-2	యుగానికి ఒక్కడు -11.00, 4.40 కోర్ట్(తెలుగు)-1.45, 7.35, 10.30
స్క్రీన్-3	ఆఫీసర్ ఆన్ డ్యూటీ(తెలుగు)-1.30, 7.30 ఛావా(తెలుగు)-4.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-10.00, 4.15 ఆఫీసర్ ఆన్ డ్యూటీ(తెలుగు)-1.20 కోర్ట్(తెలుగు)-7.35, 10.40
స్క్రీన్-2	కోర్ట్(తెలుగు)-10.00, 4.25 ఛావా(తెలుగు)-1.05, 7.30 ఛావా(హిందీ)-10.50
స్క్రీన్-3	ఛావా(హిందీ)-10.30, 1.50 ల్యాంప్(తెలుగు)-5.10 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.35 యుగానికి ఒక్కడు(తెలుగు)-10.45
స్క్రీన్ -4	దిల్‌రూబా(తెలుగు)-10.15, 4.10, 7.20, 10.30 1000 వాలా(తెలుగు)-1.25
లలితామహల్	కోర్ట్ (తెలుగు)-11.00, 2.00, 6.00 10.00
దేవి	దిల్‌రూబా(తెలుగు) - 11.00, 2.00, 6.00, 10.00
నటరాజ్	యుగానికి ఒక్కడు (తెలుగు) - 11.00, 2.00, 6.00, 10.00
విజయ్	ఛావా (తెలుగు)-10.30, 2.15, 6.10, 10.05

మాంసం ధరలు(రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,900	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	82,047		

– నిజామాబాద్ బిజినెస్

తెరుచుకునేది ఎన్నడో..

- ముస్తాబుకే పరిమితమైన ఎంపీడీవో కార్యాలయం



భవనానికి రంగులు వేసి తాళం వేసిన దృశ్యం

డొంకేశ్వర్: కొత్త మండలాలకు మండల పరిషత్ కార్యాలయాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం సిబ్బందిని కేటాయించడం మరిచింది. నెల క్రితం డొంకేశ్వర్ మండల కేంద్రంలో హడావుడిగా మహిళా భవనానికి అధికారులు రంగులు వేసి పేర్లు రాయించారు. ఎంపీడీవోగా బ్రహ్మానందంను నియమించగా ఫర్నీచర్, కుర్చీలు లేకపోవడంతో ఆయన ఆఫీసుకు రావడం లేదు. దీంతో ఎంపీడీవో కార్యాలయానికి కొన్ని రోజులుగా తాళం వేసి ఉంటోంది. సిబ్బందితో పాటు కంప్యూటర్లను ఏర్పాటు చేయలేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిని కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.